# పోలింగ్ @ 77.54శాతం

- వనపర్తి జిల్లాలో ఆసక్తిగా సాగిన ఓటింగ్
- కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు,కలెక్టర్, ఎస్పీలు
- ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం



జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమేశ్ మిశ్రాతో కలిసి పరిశీలించిన కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



వనపర్తిలోని తెలుగువాడ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న హైకోర్టు జడ్జి నాగార్జున , నమస్తే తెలంగాణ ఫైనాన్స్ అడ్మిన్ చిరంజీవులు

వనపర్తి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం 5గంటలు దాటిన సందర్భంలో ఆలస్యమైనప్పటికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. పెద్దమందడి మండలం అమ్మపల్లెలో ఈవీఎం మొరాయించడంతో సాయంత్రం ఆరున్నర గంటల వరకు పోలింగ్ సాగింది. అలాగే శ్రీరంగాపురం మండలం జానంపేటలో ఈవీఎం నెమ్మదిగా ప నిచేయడంతో ఓటింగ్ సరళి నత్తన డకన సాగింది. కాగా యువకుల , వృద్ధులు, దివ్యాంగులు వరకు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనేక ప్రాంతాల్లో ఓటర్లు బారులు తీరారు. హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు గ్రామాలకు చేరుకొని ఆసక్తిగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

నియోజకవర్గంలో మొత్తం 2,71,151 మంది ఓటర్లుంటే, 2,10,250 మంది ఓటర్లు తమ ఓటు హ క్కును వినియోగించుకున్నారు. దీంతో నియోజకవర్గంలో 77.54శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఉదయం 7 నుంచి 9గంటల వరకు 11.50శాతం పోలింగ్ నమోదైతే 11గంటలకు 24.01శాతం, ఒంటి గంటకు 40.04 శాతం, 3గంటలకు 60.01 శాతం, సాయంత్రం 5గంటల వరకు 72.06 శాతం నమోదైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో కనిపించాయి. ఇదిలా ఉండగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితామూర్తి, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ సోమేశ్ మిశ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రాలు నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గోపాల్‌పేట, ఖిల్లాఘణపురం తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. నియోజకవర్గంలో ఎలాంటి అలజ డులు లేకుండా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసు యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.





### పథకాలకు ఓటర్ల మొగ్గు..

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలే ఓటర్లను కారుకు ఓటింగ్ జరిగేలా నడిపించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పోటాపోటీగా ప్రచారాలు కొనసాగిన నేపథ్యంలో అంతిమంగా ఓటరు తీర్పు గులాబీ జెండా వైపు నిలుస్తుందని చెబుతున్నారు. పలు విధాలుగా ప్రలోభాలకు ప్రయత్నించినప్పటికీ ఓటర్లు మాత్రం తమ నిర్ణయాన్ని మార్చుకోలేదని చెబుతున్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి తాను చేసిన అభివృద్ధి పనులతోనే ఓటర్లు గెలిపిస్తారన్న విశ్వాసాన్ని వెల్లడిచేస్తున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాల ముందు కాంగ్రెస్ జి మ్మిక్కులు ఏమాత్రం పనిచేయలేదన్న అభిప్రాయం కూడా వెల్లడవుతుంది. ఈ క్ర మంలో ఎన్నికల ఫలితాల అంచనాలతో ఆయా పార్టీలనేతలం తా మరోవైపు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పోలింగ్ సరళిని బట్టి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల వైపే ఓటర్లు నడిచినట్లు గా అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండ గా డిసెంబర్ 3వతేదీ ఎప్పుడెప్పుడు వస్తుందా అన్నట్లు నాయకులు, ఓటర్లు ఎదురు చూస్తున్నారు.



జిల్లా కేంద్రంలోని ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న మహిళలు , యువతులు


### ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి దంపతులు

వనపర్తి, నవంబర్ 30 : ఎన్నికల్లో నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని 119వ బూత్‌లో తమ ఓటు హక్కును ఉదయం వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేశామన్నారు. వనపర్తి జిల్లా కావడం, దానితోపాటు అనేక కార్యాలయాలు, ద వాఖానాలు, రహదారులు, ఉన్నత విద్యా సంస్థ లు, కళాశాలలు, విద్యాలయాలు ప్రజల కండ్ల ముందు ఉన్నాయన్నారు. వారు నన్ను ఆదరించి అభిమానిస్తారన్న సంపూర్ణ విశ్వాసం నాకున్నదన్నారు.

### మర్రికుంటలో కలెక్టర్, తెలుగువాడలో హైకోర్టు జడ్జి నాగార్జున



మర్రికుంట ప్రాథమిక పాఠశాలలో ఓటు వేసిన కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



కానాయపల్లిలో ఓటు హక్కువినియోగించుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు



మస్జీపూర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన ఐజీ రమేశ్‌రెడ్డి

జిల్లాకేంద్రంలోని మర్రికుంటలో ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ తన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటుహక్కును స్వేచ్ఛయుతంగా వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి నాగార్జున తన కుటుంబ సభ్యులు, అలాగే నమస్తే తెలంగాణ ఫైనాన్స్ అడ్మిన్ చిరంజీవులుతో కలిసి తెలుగువాడలోని పో లింగ్ బూత్‌లో ఓటు ను వేశారు. అదేవిధంగా పట్టణంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ దంపతులు, త దితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

వనపర్తి, నవంబర్ 30 : పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్ర ణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులకు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. జిల్లాకేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని కలెక్టర్ గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ మీడియంలోని 103, 104, హరిజనవాడలోని 108, 107, 101, 112, 113 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రాతో కలిసి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని 130, 131, 133 పోలింగ్ కేంద్రాలు, కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలోని 134, 132, డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయంలోని 127పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## ఓటు వినియోగించుకున్న ఓటర్లకు ధన్యవాదాలు

- వ్యవసాయశాఖ

మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 30 : నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఓటరుకు వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు. ఇది మన ప్రజాస్వామానికి మూల స్తంభం. పౌరులు తమను ఎవరు పరిపాలించాలో చెప్పడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదని, బాధ్యత, ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా ,వారి ప్రయోజనా లకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందన్నారు. కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.